

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

# తెలంగాణ జీవగడ్డ


ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక






ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , బుధవారం 04-03-2026 సంపుటి :02 సంచిక : 146 పేజీలు :04 వెల : 3.00





## ఇరాన్‌పై యుద్ధాన్ని బలవంతంగా రుద్దారు

### పాక్ రక్షణ శాఖ మంత్రి ఆగ్రహం



న్యూఢిల్లీ, మార్చి 3:
అమెరికా - ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌తో యుద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఫోన్ చేశారు. ఇరాన్‌తో యుద్ధం, తాజా పరిణామాలపై నెతన్యాహుతో చర్చించారు. శాంతి దిశగా చర్యలు తీసుకోవాలని మోదీ కోరారు. ఫోన్ సంభాషణల తాలూకా విషయాలపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా సోమవారం ఓ పోస్టు పెట్టారు.

2 లో

# మీరు ప్రధాని కావాలి

**రాహుల్‌గాంధీని కోరిన సీఎం రేవంత్**
**సానుకూలంగా స్పందించిన రాహుల్**
**మోదీపై యుద్ధానికి సిద్ధమంటూ ప్రకటన**
**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డీసీసీ అధ్యక్షులతో**
**సమావేశంలో ఆసక్తికర పరిణామం**
**చప్పట్లతో మార్మోగిన సమావేశ మందిరం**
**రేవంత్ శక్తిమంతుడంటూ రాహుల్ ప్రశంస**
**బీసీ రిజర్వేషన్‌పై ప్రైవేటు బిల్లుకు సుముఖం**



హైదరాబాద్, మార్చి 3:
వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రధాని అభ్యర్థిని తానేనన్న సంకేతాన్ని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఇచ్చారు. దేశం కోసం రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని, ప్రధాని అభ్యర్థి బాధ్యతలు తీసుకునేందుకు ఆయన అంగీకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో సోమవారం జరిగిన డీసీసీ అధ్యక్షుల శిక్షణా కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, ఇది తాను ఒక ముఖ్యమంత్రిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కోరుతున్నానని అన్నారు. రాహుల్‌గాంధీ అంగీకరిస్తే ఆయన్ను ప్రధానిని చేసేందుకు బరాబర్ నిలిచి పోరాడతామని చెప్పారు. డీసీసీ అధ్యక్షులు ముఖ్యమంత్రితో శృతి కలిపారు. రేవంత్ ప్రతిపాదనను సానుకూలంగా తీసుకున్న రాహుల్‌గాంధీ.. మోదీపై యుద్ధానికి తాను సిద్ధమని ప్రకటించారు. తద్వారా వచ్చే ఎన్నికల్లో తానే ప్రధాని అభ్యర్థినన్న సంకేతాన్ని రాహుల్‌గాంధీ తొలిసారిగా ఇచ్చారు. రాహుల్ స్పందనతో సమావేశ మందిరం చప్పట్లతో దద్దరిల్లి పోయింది. ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షులతో రాహుల్‌గాంధీ మాటామంతీ కార్యక్రమానికి ముగింపుగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు.దేశం కోసం రాహుల్‌గాంధీ ప్రధాని కావాల్సిందేనన్నారు. ఆయన కుటుంబంలో ముత్తాత నెహ్రూ, నానమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీలు ప్రధానులుగా చేశారని గుర్తు చేసుకున్నారు. కుటుంబంలో ముగ్గురు ప్రధానులుగా చేయడంతో రాహుల్‌గాంధీకి ప్రధాని పదవిపై వ్యామోహం లేదని చెప్పారు. అత్యంత సాధారణ జీవితం గడుపుతూ, అందరితో కలిసి పోతూ రాజకీయాలు నిర్వహిస్తున్నారని అన్నారు.దేశం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయ్యేలా ప్రతి ఒక్కరూ కష్టపడాలని రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు పిలుపునిచ్చారు.

2 లో

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక


# ఇరాన్ దాడులపై గల్ఫ్ దేశాల సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 3: అమెరికా - ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌తో యుద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఫోన్ చేశారు. ఇరాన్‌తో యుద్ధం, తాజా పరిణామాలపై నెతన్యాహుతో చర్చించారు. శాంతి దిశగా చర్యలు తీసుకోవాలని మోదీ కోరారు. ఫోన్ సంభాషణల తాలూకా విషయాలపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా సోమవారం ఓ పోస్టు పెట్టారు.ఆ పోస్టులో.. 'ప్రస్తుత పరిస్థితులపై చర్చించేందుకు ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో టెలిఫోన్‌లో మాట్లాడాను. తాజా పరిణామాలపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోందని చెప్పాను. పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నాను. యుద్ధాన్ని త్వరితగతిన నిలిపివేయాల్సిన అవసరాన్ని భారత్ పునరుద్ఘాటిస్తోంది' అని రాసుకొచ్చారు.ఇరాన్ దాడులపై గల్ఫ్ దేశాలు సమావేశం నిర్వహించాయి. యూఏఈ, బహ్రెయిన్,



ఒమన్, ఖతార్, కువైట్, సౌదీ అరేబియా విదేశాంగ మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 'ఇరాన్ దాడులను చూస్తూ ఊరుకోం. మమ్మల్ని మేం రక్షించుకుంటాం. దేశాలు ఇరాన్‌పై తిరిగి దాడి చేసే హక్కు మాకు ఉంది. మా పౌరుల రక్షణకు చర్యలు తీసుకుంటాం' అని గల్ఫ్ దేశాలు తేల్చి చెప్పాయి.

# అమెరికా - ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌తో యుద్ధం



న్యూఢిల్లీ, మార్చి 3: అమెరికా - ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్‌తో యుద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు ఫోన్ చేశారు. ఇరాన్‌తో యుద్ధం, తాజా పరిణామాలపై నెతన్యాహుతో చర్చించారు. శాంతి దిశగా చర్యలు తీసుకోవాలని మోదీ కోరారు. ఫోన్ సంభాషణల తాలూకా విషయాలపై ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా సోమవారం ఓ పోస్టు పెట్టారు.ఆ పోస్టులో.. 'ప్రస్తుత పరిస్థితులపై చర్చించేందుకు ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో టెలిఫోన్‌లో మాట్లాడాను. తాజా పరిణామాలపై భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోందని చెప్పాను. పౌరుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నాను. యుద్ధాన్ని త్వరితగతిన నిలిపివేయాల్సిన అవసరాన్ని భారత్ పునరుద్ఘాటిస్తోంది' అని రాసుకొచ్చారు.ఇరాన్ దాడులపై గల్ఫ్ దేశాల సమావేశంఇరాన్ దాడులపై గల్ఫ్ దేశాలు సమావేశం నిర్వహించాయి. యూఏఈ, బహ్రెయిన్, ఒమన్, ఖతార్, కువైట్, సౌదీ అరేబియా విదేశాంగ మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. 'ఇరాన్ దాడులను చూస్తూ ఊరుకోం. మమ్మల్ని మేం రక్షించుకుంటాం. దేశాలు ఇరాన్‌పై తిరిగి దాడి చేసే హక్కు మాకు ఉంది. మా పౌరుల రక్షణకు చర్యలు తీసుకుంటాం' అని గల్ఫ్ దేశాలు తేల్చి చెప్పాయి.

# మీరు ప్రధాని కావాలి

హైదరాబాద్, మార్చి 3:
వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రధాని అభ్యర్థిని తానేనన్న సంకేతాన్ని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఇచ్చారు. దేశం కోసం రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని, ప్రధాని అభ్యర్థి బాధ్యతలు తీసుకునేందుకు ఆయన అంగీకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో సోమవారం జరిగిన డీసీసీ అధ్యక్షుల శిక్షణా కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, ఇది తాను ఒక ముఖ్యమంత్రిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కోరుతున్నానని అన్నారు. రాహుల్‌గాంధీ అంగీకరిస్తే ఆయన్ను ప్రధానిని చేసేందుకు బరాబర్ నిలిచి పోరాడతామని చెప్పారు. డీసీసీ అధ్యక్షులు ముఖ్యమంత్రితో శృతి కలిపారు. రేవంత్ ప్రతిపాదనను సానుకూలంగా తీసుకున్న రాహుల్‌గాంధీ.. మోదీపై యుద్ధానికి తాను సిద్ధమని ప్రకటించారు. తద్వారా వచ్చే ఎన్నికల్లో తానే ప్రధాని అభ్యర్థినన్న సంకేతాన్ని రాహుల్‌గాంధీ తొలిసారిగా ఇచ్చారు. రాహుల్ స్పందనతో సమావేశ మందిరం చప్పట్లతో దద్దరిల్లి పోయింది. ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షులతో రాహుల్‌గాంధీ మాటామంతీ కార్యక్రమానికి ముగింపుగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. దేశం కోసం రాహుల్‌గాంధీ ప్రధాని కావాల్సిందేనన్నారు. ఆయన కుటుంబంలో ముత్తాత నెహ్రూ, నానమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీలు ప్రధానులుగా చేశారని గుర్తు చేసుకున్నారు. కుటుంబంలో ముగ్గురు ప్రధానులుగా చేయడంతో రాహుల్‌గాంధీకి ప్రధాని పదవిపై వ్యామోహం లేదని చెప్పారు. అత్యంత సాధారణ జీవితం గడుపుతూ, అందరితో కలిసి పోతూ రాజకీయాలు నిర్వహిస్తున్నారని అన్నారు.దేశం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల నేపథ్యంలో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయ్యేలా ప్రతి ఒక్కరూ కష్టపడాలని రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. "రాహుల్‌గాంధీ కూడా తాను ప్రధాని అయ్యేందుకు కృషి చేయాలి. దేశం కోసం ఆయన ఈ బాధ్యత తీసుకోవాలి. రాహుల్‌గాంధీ సంసిద్ధత వ్యక్తం చేయాలన్నది దేశ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల కోరిక" అంటూ రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. బాధ్యత తీసుకోవడానికి తాను సిద్ధమే అన్నట్లుగా రాహుల్ నవ్వుతూ తల ఊపారు. మోదీపై యుద్ధానికి తాను సిద్ధమని ప్రకటించారు. రేవంత్‌రెడ్డి తన ప్రసంగం కొనసాగిస్తూ, గడిచిన 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి సీఎం స్థాయికి వచ్చిన తాను ప్రజాజీవితంలో ఏనాడూ పైరవీలు చేయలేదని చెప్పారు. ప్రజా సమస్యలపై గళం విప్పుతూ, పోరాటాలు చేస్తూ ఈ స్థాయికి వచ్చానని వివరించారు. పోరాటాల సందర్భంగా తనపై కేసులు పెట్టారని, పరువు నష్టం దావాలు కూడా వేశారని చెప్పుకొచ్చారురేవంత్ శక్తివంతమైన నాయకుడు: రాహుల్‌సీఎం రేవంత్‌రెడ్డి శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారంటూ రాహుల్‌గాంధీ ప్రశంసించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు బాగా అమలు చేస్తున్నారంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను డీసీసీ అధ్యక్షులు తీసుకోవాలని సూచించారు. పార్టీలో పాత, కొత్తనేతలు అంటూ లేదని, అందరూ కలిసి పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. కాగా, ప్రధాని అభ్యర్థిత్వ బాధ్యతలు తీసుకునేందుకు రాహుల్‌గాంధీ సంసిద్ధత వ్యక్తం చేసిన నేపథ్యంలో లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతగానూ ఆయన పేరును ప్రతిపాదించింది కూడా రేవంత్‌రెడ్డేనంటూ పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత ఎంపికకు సంబంధించి సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చ వచ్చినప్పుడు ఆ బాధ్యతలు తీసుకోవాలంటూ రేవంత్.. రాహుల్‌ను కోరారని చెబుతున్నారు. మళ్లీ ఇప్పుడు ప్రధాని అభ్యర్థి బాధ్యతలు తీసుకోవాలంటూ రేవంత్ రాహుల్‌ను కోరడం, ఆయన సంసిద్ధత వ్యక్తం చేయడం జరిగింది.

# ప్రపంచాన్ని తుపాకీతో బెదిరించి

వారు ఎప్పుడూ నేర్చుకోరు, ఎప్పటికీ మారరు. ఒక సార్వభౌమిక దేశాన్ని దుర్బలం చేసేందుకు కలహాశీల అమెరికా అధ్యక్షుడు ఒకరు మరోసారి విధ్వంసక దాడులకు పూనుకున్నారు. తన చర్యను సమర్థించుకునేందుకు పచ్చి అబద్ధాలు, సత్యదూర వాదనలు ప్రచారం చేస్తున్నారు. ఆ దౌర్జన్యాన్ని ముందస్తుగా సంకల్పించారు, ఆ దుష్ట సంకల్పం ప్రపంచానికి వెల్లడి కాకుండా మోసపూరిత శాంతి చర్చల తంతు జరిపారు. సంయమనం వహించాలన్న మిత్రదేశాల సలహాను పాటించలేదు. ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ న్యాయ నియమాలు, ప్రజాభిప్రాయాన్ని నిర్లక్ష్యం చేశారు, మరోసారి ఆ సార్వభౌమిక దేశంపై అత్యాధునిక విధ్వంసక ఆయుధాలతో విరుచుకుపడ్డారు.
44 ఏళ్ల తర్వాత పెద్దపల్లికి 'మల్లోజుల'గతంలో వలే ఇప్పుడు కూడా అమెరికా దౌర్జన్య చర్య ఫలితం ఊహించలేనిదేమీ కాదు: ఇరాన్‌కు వ్యతిరేకంగా విస్తృతస్థాయిలో మళ్లీ ప్రారంభమైన అమెరికాఇజ్రాయెల్ దాడి మహా విధ్వంసంతో అల్లకల్లోలాన్ని సృష్టించింది. పరిస్థితులను ఇంకా భయానకం చేస్తోంది, అంతర్జాతీయ చమురు విపణి కుదేలయిపోతోంది. టెహ్రాన్ పాలకుల మద్దతు ఉన్న హెజ్బొల్లా, హౌతీ సాయుధ బృందాలు రంగంలోకి దిగడంతో కొత్త విద్వేషాలు రగుల్కొంటాయి, ఉగ్రవాద ప్రతీకారాలు విజృంభిస్తాయి. పాశ్చాత్య ప్రపంచ విరోధులు మాత్రమే పరమానందం పొందుతారు. సార్థక ఫలితాలు ఏవైనా సమకూరుతాయా? అసాధ్యం. అఫ్ఘానిస్థాన్, ఇరాక్‌లలో అమెరికా నేతృత్వాన పాశ్చాత్య దేశాల జోక్యపు చేదు ఫలితమే ఇప్పుడూ ఇరాన్‌లో చూడబోతున్నాం.అఫ్ఘాన్, ఇరాక్‌లలో జోక్యాలు క్షమించరానివి! ఆ చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోనేలేదు. ప్రపంచాన్ని తుపాకీతో బెదిరించి తాను నిర్దేశించినట్టు నడిచేలా చేయగలనని 21వ శతాబ్ది ప్రజలు ఎన్నుకున్న అమెరికా అధ్యక్షుడు ఒకరు విశ్వసించడం విస్మయకరం! నైతిక వివేచన పూర్తిగా కొరవడిన నిర్ణయ ఫలితమే ఇరాన్‌పై దాడి. జార్జి బుష్ హయాంలో 2003లో ఇరాక్ దురాక్రమణ, ఇప్పుడు ఇరాన్‌పై భీకర దాడులు రెండూ ఒకే విధమైనవి. ఇతర దేశాలలో అమెరికా జోక్యాలు వియత్నాంలోనూ, 1953లో సీఐఏ ఆధ్వర్యంలో జరిగిన పాలన మార్పు రెండూ అంతిమంగా విఫలమయ్యాయి. ఆ వైఫల్యాలకు అమెరికా భారీ మూల్యమే చెల్లించవలసి వచ్చింది. విదేశాలలో అమెరికా జోక్యం చేసుకోవడాన్ని నివారిస్తానని ట్రంప్ వాగ్దానం చేశారు. అది కల్తీలేని బొంకుమాట. ప్రపంచ దేశాలతో అమెరికా సంబంధాల తీరుతెన్నులను ట్రంప్ మార్చివేయగలరని విశ్వసిస్తున్నవారు 1945 అనంతరం సామ్రాజ్యవాద దురహంకారంతో అది పాల్పడిన నీతిబాహ్య చర్యలను ఓసారి సమీక్షించండి. పూర్వపు అధ్యక్షులకు ట్రంప్ భిన్నమైన వ్యక్తి కాదు. జనవరిలో వెనెజువెలా అధ్యక్షుడిని అరెస్ట్ చేసి తీసుకువెళ్లిన తరువాత ఆ దేశంలోని చమురు సంపద మాత్రమే తనకు అవసరమని ట్రంప్ అన్నారు. అయితే ఆ తరువాత ఇతర విషయాలలో సంభవిస్తున్నది గమనిస్తే అమెరికా సామ్రాజ్యవాద జోక్యాల తుచ్ఛ చరిత్రకు భిన్నంగా లేదని అర్థమవుతుంది.జార్జి బుష్ మాదిరిగానే డొనాల్డ్ ట్రంప్ సైతం అబద్ధాలే పునాదిగా ఒక సంక్షోభాన్ని సృష్టించారు. బుష్, ఆయన సహ నేరస్థుడు టోనీ బ్లెయిర్ వలే ట్రంప్ సైతం ఉద్దేశపూర్వకంగా ఇరాన్ నుంచి సంభావ్య ముప్పును గోరంతలు కొండంతలు చేశారు. దీర్ఘ శ్రేణి క్షిపణులను ఇరాన్ అభివృద్ధి చేస్తోందని, వాటివల్ల యూరోపియన్ దేశాలలోని అమెరికా బలగాలకు ముప్పు ఏర్పడవచ్చని, ఆ క్షిపణులు అమెరికా భూభాగాలకు కూడా చేరగలవని పదే పదే చెప్పారు. సద్దాం హుస్సేన్ కల్పిత ఆయుధాల విషయంలో బుష్ ప్రభృతులు చేసినటువంటి తప్పుడు ప్రచారాన్నే ఇరాన్ విషయంలో ట్రంప్ చేశారు. ఇరాన్ దాడులకు సిద్ధమైనందునే తాము ముందస్తు దాడులు చేశామన్న ఇజ్రాయెల్ వాదనలో సత్యం ఏ మాత్రం లేదు. గత ఏడాది జూన్‌లో అమెరికాఇజ్రాయెల్ మొదటి సంయుక్త దాడి అనంతరం నెలకొన్న శాంతియుత పరిస్థితులను పరిరక్షించుకునేందుకే ఇరాన్ శతవిధాలా ప్రయత్నిస్తోంది. అణ్వాయుధాల తయారీ సామర్థ్యాన్ని సైతం ఇరాన్ వేగంగా సమకూర్చుకుంటోందని ట్రంప్ చేస్తున్న వాదనను గత ఇరవై ఏళ్లుగా ఇరాన్ పాలనావ్యవస్థ సర్వోన్నత అధినేత మొదలు జూనియర్ మంత్రి దాకా ప్రతి ఒక్కరూ ఖండిస్తూ వస్తున్నారు. 'తాము ఎట్టి పరిస్థితులలోనూ అణ్వాయుధాన్ని అభివృద్ధి పరచబోమని' ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అర్ఘాషి నిన్నగాక మొన్న స్పష్టంగా ప్రకటించారు. దీనిపై వాద ప్రతివాదాలు జరిగాయి. అయితే ఇరాన్ అణ్వాయుధాల తయారీలో పురోగతి సాధించినట్టు ఎటువంటి రుజువులను అమెరికా, ఐక్యరాజ్యసమితి అధికారులుగానీ నెతన్యాహు గానీ ప్రపంచానికి వెల్లడించలేకపోయారు.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక




# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్

## అగ్రస్థానంలో స్మృతి మంధాన

ఇంటర్నెట్ డెస్క్: టీమిండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. తాజాగా ఐసీసీ విడుదల చేసిన జాబితాలో 790 పాయింట్లతో టాప్ స్పాట్‌లో నిలిచింది. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో స్మృతి ఓ హాఫ్ సెంచరీ నమోదు చేసిన విషయం తెలిసిందే. దీంతో సౌతాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్(780)ను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది.వన్డే సిరీస్‌లో భారత్‌పై సెంచరీలు సాధించిన బెత్ మూనీ(749), అలీసా హీలీ(744) పైకి దూసుకొచ్చి ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. టీమిండియా బ్యాటర్లలో కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్(652) 9వ స్థానంలో ఉండగా.. జెమీమా రోడ్రిగ్స్(635) 12వ స్థానానికి పరిమితమైంది. ఇగ బౌలింగ్ ర్యాంకింగ్స్ జాబితా విషయానికొస్తే.. ఇటీవల ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్న స్టార్ బౌలర్ దీప్తి శర్మ(614) పదో స్థానానికి పడిపోయింది. ఆస్ట్రేలియా ప్లేయర్ అలానా కింగ్(775) అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆ తర్వాతి స్థానాల్లో సోఫీ ఎకిల్‌స్టన్(747), ఆష్లీ గార్డ్‌నర్(713) కొనసాగుతున్నారు.టీ20 ర్యాంకింగ్స్‌లో..ఐసీసీ విడుదల చేసిన మహిళల టీ20 ర్యాంకింగ్స్ జాబితాలో బెత్ మూనీ 787 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. టీమిండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన 770 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. కాగా జెమీమా రోడ్రిగ్స్(644) 11వ స్థానం, హర్మన్ ప్రీత్ కౌర్(638) 15వ స్థానాల్లో కొనసాగుతున్నారు. టీ20 బౌలింగ్ జాబితాలో పాకిస్థాన్ ప్లేయర్ సాదియా ఇక్బాల్ 743 పాయింట్లతో తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. ఆ తర్వాత స్థానాల్లో సదర్లాండ్(729), సూఫీ ఎకిల్‌స్టన్(727), దీప్తి శర్మ(717) ఉన్నారు.











# చరణ్ మాస్ స్టెప్స్

## సమంత రియాక్షన్ ఇదే

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్  జాన్వీ కపూర్  జంటగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం పెద్ది (గావఎఎజ). వృద్ధి సినిమాస్ బ్యానర్ పై సతీష్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన ఫస్ట్ షాట్, చికిరి చికిరి సాంగ్ ఇండస్ట్రీని షేక్ చేశాయి. ఏప్రిల్ 30 న పెద్ది ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ స్పీడు పెంచిన చిత్రబృందం సినిమా నుంచి ఒక్కో లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేస్తున్నారు. మార్చి 2న పెద్ది సెకండ్ సింగిల్ రైరై రారా రిలీజ్ అయిన సంగతి తెల్సిందే.హీరో క్యారెక్టరైజేషన్ ను తెలిపే ఈ సాంగ్ నెట్టింట వైరల్ అవుతూనే ఉంది. ముఖ్యంగా రామ్ చరణ్ మాస్ స్టెప్స్ కి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. జానీ మాస్టర్ కంపోజ్ చేసిన స్టెప్స్ పై కొందరు విముఖత చూపిస్తున్నారు. ఎప్పుడు ఒకేలాంటి స్టెప్స్ తో జానీ మాస్టర్ బోర్ కొట్టిస్తున్నారని పెదవి విరుస్తున్నారు. మరికొందరు మాత్రం చరణ్ గ్రేస్ చూసి షాక్ అవుతున్నారు. చిరంజీవిని మించి చరణ్ డ్యాన్స్ చేశాడు అని కామెంట్స్ పెడుతున్నారు.చరణ్ డ్యాన్స్ చూసి కేవలం అభిమానులు మాత్రమే కాదు హీరోయిన్ సమంత కూడా ఫిదా అయ్యారు. చరణ్ మాస్ స్టెప్స్ కు సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ ఆయనను పొగడ్తలతో ముంచెత్తారు. రామ్ చరణ్ ఒకే ఒక్కడు అంటూ క్యాప్షన్ పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. రామ్ చరణ్ - సమంత కలిసి రంగస్థలం సినిమాలో నటించారు. అప్పటి నుంచి సామ్.. చరణ్ యాక్టింగ్ కి, డ్యాన్స్ కి పెద్ద ఫ్యాన్. ఇక సామ్ పోస్ట్ చూసి మెగా ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరి పెద్ది సినిమాతో చరణ్ ఎలాంటి రికార్డులు సృష్టిస్తారో చూడాలి.

